www.prajasakti.com

# ప్రజాశక్తి

శనివారం 30 డిసెంబర్ 2023

5

కాకినాడ




## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - పెద్దాపురం

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని ఆర్‌డిఒ జె.సీతారామారావు అన్నారు. శుక్రవారం పెద్దాపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రాపర్తి రాంబాబు అధ్యక్షతన జరిగిన జర్నలిస్టులకు పోస్టల్ బీమా కార్డుల పంపిణీ సభలో ఆయన మాట్లాడారు. అనంతరం ప్రెస్ క్లబ్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బి.అశోక్ కుమార్, ఇఒపిఆర్‌డి కె.రాజశేఖర్, ప్రెస్ క్లబ్ కార్యదర్శి ఎన్.వినాయక్, తపాలా శాఖ బిపిఎంలు రవి, ఎం.వెంకటేశ్వరరావు, పాత్రికేయులు మెల్లి సూర్యనారాయణ, ఈశ్వరరావు, రాయవరపు వీరబాబు, వచ్చిపాల ప్రసాదరావు, బుజ్జిబాబు, బి.కుమార్, ప్రసాద్, సుబ్రహ్మణ్యం, శ్రీధర్, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# నూతనోత్సాహంతో కదన రంగంలోకి...

▸ ముగిసిన ఎస్‌ఎఫ్‌ఐ 24వ రాష్ట్ర మహాసభ ▸ భారీ ప్రదర్శన, బహిరంగ సభ




**రాష్ట్ర మహాసభ నింపిన స్ఫూర్తితో నూతనోత్సాహంతో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు కదనరంగంలోకి వెళ్తున్నారు. భవిష్యత్ కర్తవ్యాలను నిర్ణయించుకుని విద్యారంగం పరిరక్షణ కోసం పోరాటాలకు సిద్ధమయ్యారు. కాకినాడలో మూడు రోజులు పాటు జరిగిన మహాసభ శుక్రవారం బహిరంగ సభతో ముగిసింది. చివరి రోజు అఖిలభారత నాయకుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. చివరి రోజు నూతన కమిటీని ఎన్నుకున్నారు.**

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కాకినాడలో మూడు రోజులు పాటు ఉత్సాహంగా జరిగిన ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభ శుక్రవారంతో ముగిసింది. చివరి రోజున ఎస్‌ఎఫ్‌ఐ అఖిలభారత అధ్యక్షుడు ఎవిపి.సాను మాట్లాడారు. దేశంలో విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కేంద్రంలో బిజెపి సర్కారు విద్యారంగంపై చేస్తున్న దాడిని, కాషాయీకరణ జరుగుతున్న విధానాలను సభ దృష్టికి తీసుకొచ్చారు. వీటిపై ఉద్యమించాల్సిన అవసరాన్ని తెలిపారు. జెఎన్‌యుఎస్‌యు అధ్యక్షురాలు ఐషీఘోష్ దేశంలో ప్రస్తుతం విద్యావ్యవస్థ ఛిన్నాభిన్నంగా మారిన విధానాన్ని వివరించారు. మోడీ సర్కార్ వచ్చిన తరువాత విద్యారంగంలో వినాశకర మార్పులు వచ్చాయన్నారు. చరిత్రను మార్చి రాయడం వంటి చర్యలను వివరించారు. సమాజం ప్రమాదంలో పడిందని దీన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపైనే ఉందన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ అఖిలభారత మాజీ అధ్యక్షులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిరంతరం విద్యారంగ సమస్యలపై పనిచేయడమే కాకుండా మహోన్నత స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. యువత పెడదోవ పట్టకుండా ఉండాలంటే సమాజంలో అన్ని అంశాలపై ఎడ్యుకేట్ చేయాల్సిన అవసరాన్ని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, విద్యారంగ సమస్యలను విద్యార్థుల్లోకి తీసుకెళ్లి వ్యతిరేకించేలా పనిచేయాలని సూచించారు.


**ఉద్యమ స్ఫూర్తిని నింపిన నాయకుల ప్రసంగాలు**

ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభ సందర్భంగా పలువురు నాయకుల ప్రసంగాలు ఉద్యమ స్ఫూర్తిని నింపాయి. ఈ మహాసభలో తొలిరోజు పిడిఎఫ్ మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బిజెపి సర్కారు అవలంబిస్తున్న విద్య వినాశకర విధానాలను వివరించారు. ఎయిడెడ్ విద్యావ్యవస్థ నిర్వీర్యమైన క్రమాన్ని తెలిపారు. వీటికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన ఆవశ్యకతను వివరించారు. కేరళలో అమలవుతున్న ప్రత్యామ్నాయ విద్యా విధానాన్ని తెలియజేశారు. విద్యాసంస్థల్లో భారీ పోస్టులను భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ విధానాలను, ఫలితంగా ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యమవుతున్న తీరును వివరించారు. వీటికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరాన్ని వివరించారు. రెండో రోజు పిడిఎఫ్ ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు హాజరై మాట్లాడారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు నడవడిక ఎలా ఉండాలనే దానిపైన సూచనలు చేశారు. విద్యారంగంలో ప్రయివేటీకరణ విధానాలు, ప్రయివేటు యూనివర్సిటీలు పెరుగుదల వల్ల కలిగిన నష్టాలను వివరించారు. మరో పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐవి మాట్లాడుతూ ఏడాది చాలాకాలం విద్యార్థులు నూతనంగా ఎస్‌ఎఫ్‌ఐలోకి రావడం అభినందనీయమన్నారు. వారు గత వ్యక్తిగత నడవడిక, పద్ధతులను పూర్తి స్థాయిలో మార్చుకొని విద్యా సమస్యలు, విద్యార్థుల సమస్యలు, సమాజంలో జరిగే ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పోరాటం చేయగలిగే పోరాట పటిమను అలవాటు చేసుకోవాలన్నారు. అలాగే పలువురు మాజీ నాయకులు, పలు ప్రజా సంఘాల నాయకులు హాజరై సౌహార్ద సందేశాలను ఇచ్చారు. ఆయా రంగాల్లో నెలకొన్న సమస్యలు, ఐక్య ఉద్యమాల ఆవశ్యకతను వివరించారు. మూడు రోజులుగా ఉత్సాహంగా సాగిన మహాసభలో నాయకులు వారివారి జిల్లాల రిపోర్టులను, ఉద్యమంలో సాధించిన విజయాలను వివరించారు. భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకుని సొంత జిల్లాలకు పయనమయ్యారు.



## అందరి సహకారంతో మహాసభ విజయవంతం

అందరి సహకారంతో ఎస్‌ఎఫ్‌ఐ 24వ రాష్ట్ర మహాసభ జయప్రదమైందని, సహకారాలు అందించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎం.సూరిబాబు అన్నారు. ఏర్పాట్లపై ఆహ్వాన సంఘం తరపున సూరిబాబు మాట్లాడారు. 30 రోజులు వ్యవధిలోనే రాష్ట్ర మహాసభలకు ఏర్పాట్లు చేశామన్నారు. పలువురు విద్యార్థులు వాలంటీర్లుగా మహాసభలు విజయవంతానికి కష్టపడి పని చేశారన్నారు. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు అందించిన సాయం మరువలేనిదన్నారు. జెఎన్‌టియుకె విసి జివిఆర్ ప్రసాదరాజు, ఇతర పెద్దలు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు.


భగత్‌సింగ్ చిత్రపటంతో విద్యార్థి


ఐక్యతను చాటుతూ...


డైరీ ఆవిష్కరణ


హాజరైన విద్యార్థులు

# డిఎఫ్‌ఎం పనుల వేగవంతానికి ఆదేశం

ప్రజాశక్తి-కాకినాడ

జిల్లా మినరల్ ఫండ్ (డిఎఫ్‌ఎం)తో చేపట్టిన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో డిఎఫ్‌ఎం నిధులతో కాకినాడ జిల్లాలో చేపట్టిన పనుల ప్రగతిపై ప్రత్తిపాడు ఎంఎల్‌ఎ పర్వత శ్రీపూర్ణచంద్ర ప్రసాద్, మైన్స్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో కలిసి ఆమె సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో డిఎఫ్‌ఎం నిధులతో 281 పనులను రూ.43.955 కోట్లతో మంజూరు చేసినట్టు చెప్పారు. వీటిలో రూ.16.175 కోట్ల ఖర్చుతో 51 పనులు ఇప్పటివరకు పూర్తి చేసినట్టు చెప్పారు. 103 పనులు వివిధ దశల్లో ఉన్నాయని ఆమె తెలిపారు. అంతర్గత రహదారులు, పశువుల ఆసుపత్రి, మంచి నీటి ట్యాంకులు, పాఠశాలలకు అదనపు తరగతులు, రోడ్లు, కల్వర్టులు, అంగన్‌వాడీ భవనాలు తదితర నిర్మాణాలు చేపట్టినట్టు చెప్పారు. ఈ పనులన్నీటిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి వినియోగంలోనికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. పనులు పూర్తయిన మేరకు బిల్లులు సమర్పించాలన్నారు. పంపా రిజర్వాయర్ గేట్లు మరమ్మతులకు రూ.4.45 లక్షలు, ప్రతిపాడు మండలంలోని శంఖవరం, వేళంగి గ్రామాల మధ్య రోడ్డు మరమ్మతులు మొత్తం రూ.100 లక్షలు, ఉత్తరకంచి-పెద్దిపాలెం గ్రామాల మధ్య రోడ్డు మరమ్మతులకు రూ.20 లక్షలు, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పిఠాపురం బ్రాంచ్ కెనాల్ పనుల నిమిత్తం రూ.4.99 లక్షలు, కరప మండలంలోని ఎండమూరు, సంపర, కురాడ గ్రామాల పరిధిలోని బోడి కాలువ డీసిల్టేషన్ పనులు నిమిత్తం రూ.27.81 లక్షలు కొత్తగా మంజూరు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. సమావేశంలో డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీరమణి, వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్ కుమార్, పశుసంవర్ధక శాఖ జెడి ఎస్.సూర్యప్రకాశరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్‌డిఒలు ఇట్ల కిషోర్, జె.సీతారామరావు, మైన్స్ డిడి ఇ.నరసింహారెడ్డి, ఐసిడిఎస్ పీడీ కె.ప్రవీణ, ఆర్ అండ్ బి ఎస్ఇ హరిప్రసాద్ బాబు, పంచాయతీరాజ్ ఎస్ఇ బి.సత్యనారాయణ మూర్తి, పెద్దాపురం ఇరిగేషన్ డిఇ రామ్‌గోపాల్, జెడ్‌పి ఎఒ ఎం.బుజ్జిబాబు పాల్గొన్నారు.

కెకెడి-4 సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

## మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి-కాకినాడ

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని నేషనల్ గ్రీన్ కోర్ రాష్ట్ర సంచాలకులు పి.స్రవంతి కోరారు. నేషనల్ గ్రీన్ కోర్, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో పర్యావరణ విద్యా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నిమిత్తం కాకినాడ జిల్లాలోని వివిధ పాఠశాలలను శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించాల్స ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. జీవ వవైవిధ్యాన్ని పరిరక్షించాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. డిఇఒ జి.నాగమణి, విపిజి.వాణీకుమారి, సిహెచ్.రవి, గ్రీన్ కోర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జి.సత్యనారాయణ, గ్రీన్‌కోర్ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, కెవికె.మహేశ్వరరావు, కిరణ్ కుమారి పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ విగ్రహం తొలగింపుపై నిరసన

ప్రజాశక్తి-కాకినాడ

నగరంలోని సినిమా రోడ్డులో మాజీ సిఎం ఎన్‌టిఆర్ విగ్రహం తొలగింపునకు నిరసనగా టిడిపి నాయకులు శుక్రవారం నిరసన తెలిపారు. సంత చెరువు కనకదుర్గమ్మ అమ్మవారి గుడి బయట ఎన్‌టిఆర్ విగ్రహాన్ని తొలగించడంతో టిడిపి శ్రేణులు శ్రేణులు అక్కడికి చేరి నిరసన తెలిపారు. అదే సమయంలో ఎన్టీఆర్ విగ్రహం పక్కన గుడి బయట వైసిపి నాయకులు లౌడ్ స్పీకర్ల నుంచి వచ్చిన కీర్తనలకు భజనలు మొదలు చేపట్టారు. దీనిపై టిడిపి నాయకులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో వివాదం చోటు చేసుకుంది. డిఎస్‌పిలు పి.మురళీకృష్ణారెడ్డి, బి.అప్పారావు పోలీసు సిబ్బంది వారిని వారించారు.

# ఉరి తాళ్లతో మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి - పెద్దాపురం, పిఠాపురం

తమ సమస్యల పరిష్కారం కోరుతూ మున్సిపల్ వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 4వ రోజుకు చేరుకుంది. స్థానిక మున్సిపల్ సెంటర్‌లో నిర్వహిస్తున్న సమ్మె శిబిరం వద్దకార్మికులు ఉరి తాళ్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు సిరపరపు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తోందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి మాట తప్పారన్నారు. ఇంజినీరింగ్ కార్మికులకు ఇస్తామని చెప్పిన రిస్క్ హెల్త్ అలవెన్సులు ఇవ్వడానికి ప్రభుత్వం చాలా ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శివకోటి అప్పారావు, వర్రే గిరిబాబు, ఇసరపు దుర్గాప్రసాద్, సింగంపల్లి సింహాచలం, ముత్యాల దుర్గ, వర్రే భవాని, దొండపాటి శేషారావు, మడికి మోహన్‌రావు, యాసలపు శ్రీకాంత్, వర్రే రాజేష్, కెవి.రమణ, బాసిన భద్రరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.


పెద్దాపురంలో ఉరి తాళ్లు వేసుకుని నిరసన తెలుపుతున్న కార్మికులు

పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలులో సమ్మె శిబిరంలో చెవులో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి మాట్లాడారు. శానిటేషన్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఎన్నికలు ముందు జగన్ అందరినీ పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని ఆ హామీ నిలబెట్టుకోవాలన్నారు. ప్రజల ఆరోగ్యం అందించే ప్రధాన భూమికలో వీళ్ళ పాత్ర చాలా కీలకమని తక్షణం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్‌విఎస్‌ఎన్.వర్మ సమ్మె శిబిరం వద్దకు వచ్చి మద్దతు తెలిపారు. తక్షణం మున్సిపల్ శానిటేషన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.యేసమ్మ, సిహెచ్‌వి.రమణ, జి.రాజులు, కుమారి, భాను ప్రసాద్, రామారావు, సత్యవతి పాల్గొన్నారు.

# సిఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి-కాకినాడ

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి కాకినాడ పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లనూ పటిష్టవంతంగా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన సిఎం సభ జరగనున్న ఆర్‌ఎంసి గ్రౌండ్ ఆవరణను వివిధ విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన పనులపై అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో స్పెషలాఫీసర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సభా వేదిక వద్ద పారిశుధ్యం, ఇతర ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఇ పి.సత్య కుమారి, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, డిసిపి హరిదాస్, ఎంహెచ్ఒ డాక్టర్ పృథ్వీ చరణ్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, ఉద్యాన సహాయ సంచాలకులు టివి.శిరిల్, వెంకటరావు పాల్గొన్నారు.

## కార్టూ'నిజం'




## మార్కెట్ ధరకే చేపలు కొనాలి

ప్రజాశక్తి- తాళ్లరేవు

రైతాంగానికి నష్టం కలగకుండా మార్కెట్ ధరకే చేపలు కొనుగోలు చేయాలని ఆక్వా రైతుల సంఘం నాయకులు కోరారు. శుక్రవారం తాళ్లరేవు పంచాయితీ శ్రీరంగనాయకపురంలో నడింపల్లి వినోద్ ఆధ్వర్యాన ఆక్వా రైతులు, కొనుగోలుదారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. కాలాడి కామేశ్వరరావు, నిమ్మకాయల సత్యనారాయణమూర్తి, మల్లిపూడి సత్యనారాయణ, యాళ్ల వెంకన్న, మేడిశెట్టి కృష్ణ, గొట్టుముక్కల నాగరాజును రైతులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఏడు తీర్మానాలు చేయగా ఐదు తీర్మానాలకు కొనుగోలుదారులు అంగీకరించారు. మిగిలిన రెండు తీర్మానాలపై చర్చించి త్వరలో తమ నిర్ణయం తెలియజేస్తామని తెలిపారు. మత్స్యశాఖ అధికారి గోపి మాట్లాడారు. రైతులు సంఘంగా ఏర్పాటు కావడం పట్ల అభినందనలు తెలిపారు. పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు సత్యనారాయణ, అంజిబాబు, లంకె నూకరాజు, వేలూరి సూర్యనారాయణ, వైదాడి ధర్మారావు, పిల్లి వీరనాగు, సూరంపూడి శ్రీనివాస్, రవిరాజు, పోతాబత్తుల నూకరాజు, గుత్తుల సత్యనారాయణ, సతీష్, చంటి, గొర్రిపూడి శ్రీను, భజన సత్తిబాబు, బాబ్జి పాల్గొన్నారు.


చికిత్స పొందుతున్న నరసింహారావు

## క్షతగాత్రునికి సానా ఫౌండేషన్ సాయం

ప్రజాశక్తి-కాకినాడ

ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆర్థిక సాయం చేసింది. కత్తిపూడికి చెందిన పాలపర్తి నరసింహారావు గురువారం రాత్రి ప్రమాదానికి గురయ్యాడు. ఆయన తలతో పాటు ఎడమ కాలికి గాయమయ్యింది. విషయం తెలుసుకున్న జనసేన నాయకుడు కత్తిపూడి బాబీ నరసింహారావును పవరలోని ఒక ప్రైవేటు హాస్పిటల్లో చేర్పించారు. వైద్యానికి ఆర్థిక సాయం అందజేశారు.

## ఉపాధి హామీ మేట్లకు శిక్షణ

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

ఉపాధి హామీ మేట్లకు శుక్రవారం ఎంపిడిఒ నారాయణ రావు ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్ఐసి సర్వర్‌పై అవగాహన కల్పించారు. కూలీల హాజరు ప్రభుత్వం పూర్తిగా మేట్ల వ్యవస్థకే ఇచ్చినట్లు తెలిపారు. సెల్ ఫోన్‌లో యాప్ ద్వారా ఉపాధి హామీ కూలీలకు హాజరు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ రాజాబాబు, ఇసి రమేష్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ నందీశ్వర్ పాల్గొన్నారు.

# ఉద్యోగుల షోకాజ్ నోటీసుల దహనం

ప్రజాశక్తి-కాకినాడ

పది రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు నోటీసులు ఇవ్వడం ద్వారా, మెమోలు పంపడం ద్వారా ఉద్యమాన్ని ఆపలేరని, అధికారులు ఇచ్చిన నోటీసులను అంబేద్కర్ విగ్రహం వద్ద దహనం చేసి శుక్రవారం నిరసన తెలిపారు. బెదిరింపులతో ఉద్యమాన్ని ఆపలేరంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. సమ్మె శిబిరంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రవర్తి, జెవివి రాష్ట్ర కార్యదర్శి కెఎంఎం.ఆర్ ప్రసాద్, నాయకులు బిబీ నాంచారిదేవి మాట్లాడారు. రాష్ట్రంలో ఏ చిన్న ఉద్యమం జరిగినా సమస్యలు పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, ఉద్యమాల అణిచివేతకే ప్రాధాన్యతని ఇస్తోందన్నారు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు ఉద్యోగులు ఏమాత్రం ఆందోళన చెందవద్దని, మీ ఉద్యమం విజయవంతం అయ్యేదాకా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యుటిఎఫ్ టీచర్లు మీకు సంపూర్ణ మద్దతుగా నిలబడతారని తెలిపారు. తక్షణం సమగ్ర శిక్ష ఉద్యోగులను చర్చలకు పిలిచి అన్ని డిమాండ్లు పరిష్కరించాలని జగన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులు సుదీర్ఘ పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరుణాకరన్, సీతారామారావు, పి.గిరిగోపాల్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జెఎసి జిల్లా అధ్యక కార్యదర్శులు ఎం.చంటిబాబు, సత్య నాగమణి, ఉపాధ్యక్షులు పివివి మహాలక్ష్మి, ఎ.లోవరాజు, జి.నారాయణ, శ్రీనివాస్, పి.రాజు, ఎం.గంగాధర్, రాధాకృష్ణ పాల్గొన్నారు.


నోటీసుల ప్రతులను దహనం చేస్తున్న ఉద్యోగులు

# త్వరలో సామాజిక భవనం పనుల పూర్తి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అసంపూర్తిగా ఉన్న సామాజిక భవనాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని రూరల్ నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ హామీ ఇచ్చారు. కాలనీలో అసంపూర్తిగా ఉన్న సామాజిక భవనం పూర్తి చేసే పనులను సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఈ భవనానికి శంకుస్థాపన చేశానని, అనివార్య కారణాల వల్ల భవనం పూర్తి కాలేదని అన్నారు. నెల రోజులలో భవనాన్ని అందంగా, సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తీసుకు రానున్నట్లు తెలిపారు. అనంతరం అడబాల ట్రస్ట్ కార్యాలయాన్ని సందర్శించి నిత్యాన్నదాన పథకంలో భాగంగా వృద్ధులకు భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు.


కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

## బాబు ష్యూరిటీపై ప్రచారం

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండల కేంద్రమైన జగ్గంపేటలో శుక్రవారం శెట్టిబలిజ పేటలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ప్రమాణ పత్రాలను టిడిపి నాయకులు ఇంటింటికీ పంపిణీ చేశారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభింబుద్ధి పరిచి, మూడు సాగునీటి ప్రాజెక్టులు తీసుకొచ్చి, అనేక సిమెంట్ రోడ్లు వేసి, సురక్షితమైన ఫిల్టర్ వాటర్ తీసుకువచ్చింది జ్యోతుల నెహ్రూ అన్నారు. ఆయన విజయాన్ని ఎవరు ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో రీసు రమణ, గొర్రెల వీరబాబు, వాలిశెట్టి శ్రీను పాల్గొన్నారు

## అంగన్‌వాడీ కేంద్రంలో కాలం చెల్లిన పదార్థాలు

ప్రజాశక్తి-గండేపల్లి

నీలాద్రిరావుపేట అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భిణులకు కాలం చెల్లిన పాల ప్యాకెట్లు, చిక్కీలు, బెల్లం పంపిణీ చేయడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకపక్క అంగన్‌వాడీ సిబ్బంది సమ్మెలో ఉండగా సచివాలయ సిబ్బందికి అప్పచెప్పిన పని సక్రమంగా చేయడం లేదన్నారు.

# 18వ రోజుకు అంగన్‌వాడీల దీక్షలు

**అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శుక్రవారం 18వ రోజుకు చేరింది. వర్కర్లు, హెల్పర్లు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.**

ప్రజాశక్తి-యంత్రాంగం

**కాకినాడ** దీక్షా శిబిరాన్ని సిఐటియు జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, యూనియన్ కోశాధికారి జి.రమణమ్మ ప్రారంభించారు. శిబిరాన్ని మాజీ కేంద్రమంత్రి ఎంఎం.పళ్లంరాజు, పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు సందర్శించి మద్దతు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్‌వాడీలకు రూ.18 వేలు ఇవ్వడానికి సిద్ధపడుతున్నామని చెప్పారు. 18 రోజులుగా అంగన్‌వాడీలు పోరాటం చేస్తుంటే సిఎం వైఎస్.జగన్‌కు కనిపించట్లేదా అని ప్రశ్నించారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.బేబీ రాణి శిబిరంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకుడు తాళ్లూరు రాజు, ఎల్.రమణ, జి.చంద్ర, సిహెచ్.శారద, జి.వరలక్ష్మి, డి.వెంకటలక్ష్మి, డి.సౌభాగ్యవతి, డి.పర్వీన్ సుల్తానా, సిహెచ్.రాధ, పి.వసుధ, డి.జోగాంబ, ఎస్.దీప్తి, కె.సత్యవేణి, కె.వసంత, కె.అనూష, డి.గీత, ఎస్.సూర్య కుమారి, ఎం.వరలక్ష్మి, పి.కనకదుర్గ, టి.నాగరత్నం, ఐ.జయసుధ, టి.వెంకటలక్ష్మి, ఎ.ప్రేమజ్యోతి పాల్గొన్నారు. **సామర్లకోట రూరల్** తహశీల్దారు కార్యాలయం వద్ద ఎ.అమరావతి, టి.నాగమణి ఆధ్వర్యంలో దీక్షలు చేపట్టారు. యూనియన్ జిల్లా కార్యదర్శి ఇ.చంద్రావతి మాట్లాడారు. సామర్లకోట ఐఎంఎల్ డిపో హమాలిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వి.అప్పలరాజు, అర్జున్ రావు హమాలి రాష్ట్ర కార్యదర్శి విప్పర్తి కొండలరావు, గోవింద్, బుజ్జి, శేఖర్ శిబిరంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. వి.ఎస్తేరురాణి, ఎ.వాణీదేవి, కె.వరలక్ష్మి, బాలలక్ష్మి, జి.మహాలక్ష్మి, ఎన్.మంగ లక్ష్మి, డి.రజిని పాల్గొన్నారు. **తాళ్లరేవు** వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, కౌలు రైతు సంఘం నాయకులు వల్లు రాబాబు, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు అత్తిలి బాబూరావు సమ్మె శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ఆదిలక్ష్మి, కృష్ణవేణి, అనంతలక్ష్మి పాల్గొన్నారు. **పెద్దాపురం** యూనియన్ కార్యదర్శి దాడి బేబీ మాట్లాడారు. డిఎల్.పద్మావతి, సావిత్రి, స్నేహ, కాలే దేవి, నెహ్రూకుమారి, చంటమ్మ, నాగమణి, లోవతల్లి, వసంత, తులసి, లక్ష్మి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **కరప** సమ్మెకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కటకంశెట్టి వెంకట ప్రభాకర్, దేవు వెంకటేశ్వరావు మద్దతు తెలిపారు. పి.వీరవేణి, ఎస్.వరలక్ష్మి, ఎస్ఎస్.కుమారి, దైవ కుమారి, ఆశారత్నం, కల్పలత, హెల్పర్ సత్యా మాధవి, ఎం.భవాని, నారాయణమ్మ, మంగతాయారు, సరోజిని, జ్యోతి, కల్పలత, పి.లక్ష్మి, ఎ.దేవి, బి.మనోజ, లక్ష్మి, సాయి దుర్గ, బి.భవాని పాల్గొన్నారు. **రౌతులపూడి** శిబిరంలో రత్నకుమారి, రాజేశ్వరి, సత్యవేణి మాట్లాడారు. **కాజులూరు** భవాని, వరలక్ష్మి, హనుమావతి, అన్నవరం మాట్లాడారు. ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు మద్దతు తెలిపారు. **జగ్గంపేట రూరల్** సమ్మెకు యుటిఎఫ్ నాయకులు వర్మ మద్దతు తెలిపారు. సావిత్రి, సుజాత, రామ్‌లీల, గంగాభవాని, రాజేశ్వరి, అనంత పాల్గొన్నారు **పిఠాపురం** ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి డి.తులసీదేవి మాట్లాడారు. సమ్మెకు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు డి.సత్యనారాయణ, జి.వీరబాబు, కొయ్యల రమణ, కె.శ్రీను, ఎస్.సత్తిబాబు మద్దతు తెలిపారు. విజయ శాంత, ప్రజావాణి, నాగగణిక, భవాని, నళిని పాల్గొన్నారు. **గొల్లప్రోలు (పిఠాపురం)** సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి శిబిరంలో మాట్లాడారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్మ సమ్మె శిబిరం వద్దకు వచ్చి మద్దతు తెలిపారు. వి.వెంకటలక్ష్మి, రాణి, అమల పాల్గొన్నారు.



కాకినాడ సమ్మె శిబిరంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు గిడుగు రుద్రరాజు, పళ్లంరాజు


పిఠాపురంలో..


సామర్లకోట రూరల్‌లో..


పెద్దాపురంలో..


తాళ్లరేవులో..

## నేరాలు ఘోరాలు

### రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి - నల్లజర్ల

మండలంలోని అచ్చన్నపాలెం 16వ నంబరు జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా, మరో నలుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ప్రమాదానికి సంబంధించి వివరాలు...యలమంచిలి మండలం కొక్కిరాపల్లి గ్రామానికి చెందిన ఐదుగురు భవానీ మాలదారులు విజయవాడ కనకదుర్గమ్మ గుడికి కాలినడకన బయలుదేరారు. ఈ నేపథ్యంలోనే నల్లజర్ల మండలం అచ్చన్న పాలెం గ్రామ సమీపంలో రోడ్డు ప్రక్కన మార్జిన్‌లో నడిచి వెళుతున్న వీరిని లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గొర్రెల నాని(28) అక్కడికక్కడే మృతి చెందగా, మోటూరి లక్ష్మణరావు, సుబరపు లక్ష్మణరావు, గొర్రెల అచ్చం నాయుడు, గొర్రెల శ్రీను తీవ్ర గాయాలపాలయ్యారు. గాయాలపాలైన వీరిని 108లో ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

బైకుపై వెళుతున్న ఇద్దరు యువకులు శుక్రవారం వికె.రాయపురం-మాధవపట్నం రోడ్డులో గోతుల్లో పడడంతో తీవ్రంగా గాయపడ్డారు. వారిని అత్యవసర వైద్యం నిమిత్తం ప్రత్యేక వాహనంలో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కాకినాడ సామర్లకోట ప్రయాణించే వాహనదారులు నిత్యం భారీ గుంతలలో పడి తీవ్ర గాయాలు పాలవుతుండగా, కొందరి ప్రాణాలు సైతం పోతున్నాయని ప్రయాణికులు, వాహనదారులు చెబుతున్నారు. ప్రభుత్వం కాకినాడ-సామర్లకోట రోడ్డుకు మోక్షం కలగజేయాలని పలువురు కోరుతన్నారు.

### రెండు స్కూలు బస్సులు సీజ్

ప్రజాశక్తి-రౌతులపూడి

మూడేళ్ల నుంచి నిబంధనలు పాటించని రెండు స్కూల్ బస్సులపై కేసు నమోదు చేసి రూ.లక్షా 15 వేల జరిమానా విధించి వాహనాలను స్వాధీనం చేసుకున్నట్టు జరిగిందని ఎంఇఐ బి.శ్రీనివాస్ తెలిపారు. మరో వాహనాన్ని తనిఖీ చేసి రూ.30 వేల ఫైన్ విధించి కేసు నమోదు చేశామన్నారు

### కబేళా నిర్వాహకులపై కేసు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండల కేంద్రమైన జగ్గంపేట శివారు జె.కొత్తూరు రోడ్డులో నిర్వహిస్తున్న పశువుల కబేళాపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ నాగార్జున రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మాట్లగుంట వద్ద పశువుల కాబేళా నిర్వహిస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు దాడి చేశామన్నారు. ఆ ప్రదేశంలో ఉన్న 6 పశువులను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. కబేళా నిర్వాహకుడు పైడిమల్ల రాజు, సహాయకుడు కొత్తపల్లి రాంబాబుపై కేసు నమోదు చేశామన్నారు.

### బస్సు, వ్యాన్ ఢీకొని పలువురికి గాయాలు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలం బండారులంక మాడ వారి సెంటర్ లో శుక్రవారం ఆర్‌టిసి బస్సు, ఐషర్ వ్యాన్ ఢీకొన్న ప్రమాదంలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. అమలాపురం నుంచి రాజమహేంద్రవరం వైపు వెళుతున్న అల్ట్రా పల్లె వెలుగు బస్సు ఎదురుగా వస్తున్న వ్యాన్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో బస్సులో ఉన్న కొంతమంది ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి. 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గాయాలైన వారికి ప్రథమ చికిత్స అందించారు. అమలాపురం తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### మద్యం స్వాధీనం : నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి- తాళ్లరేవు

జాతీయ రహదారి 216పై తనిఖీలు నిర్వహిస్తుండగా కోరంగి పోలీసులకు 109 మద్యం బాటిళ్లతో నలుగురు వ్యక్తులు పట్టుబడినట్టు కోరంగి ఎస్ఐ రవికుమార్ తెలిపారు. అనకాపల్లి జిల్లా మునగపాకకు చెందిన దాడి వినోద్, పెంటకోట హరీష్, మల్ల తేజ, వేగి సాయి ఒక కారులో రూ.50 వేల విలువైన 109 మద్యం బాటిళ్లను తరలిస్తుండగా కాకినాడ రూరల్ సిఐ శ్రీనివాస్ ఇచ్చిన సమాచారం మేరకు వారిని అరెస్టు చేసినట్టు చెప్పారు. రూ.6 లక్షలు విలువ చేసే కారు, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తులను కాకినాడ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుకు తరలించారు. ఈ దాడుల్లో సిబ్బంది చిట్టిబాబు, సురేష్, సూర్యచంద్ర పాల్గొన్నారు.


పరీక్షలు చేస్తున్న వైద్యులు

### 150 మందికి ఇఎన్‌టి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి- తాళ్లరేవు

పోలేకుర్రు పంచాయితీలో దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్, సూర్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా ఇఎన్‌టి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు ధర్మేంద్ర సుమారు 150 మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలేకుర్రు సర్పంచ్ వెంటపల్లి నూకరాజు, పెయ్యల రమేష్, షణ్ముఖరాజు, జక్కల చిన్నారి, విశ్వజన కళామండలి జిల్లా అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు, కెవిపిఎస్ మండల అధ్యక్షులు విప్పర్తి శ్రీనివాస్, ఎంపిటిసి బళ్ల సంధ్యారాణి పాల్గొన్నారు.

### నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ బడ్జెట్ సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం సాధారణ సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎజెండాలోని 18 అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది సకాలంలో సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు.

## యానాం వార్తలు


వికలాంగులతో డైరెక్టర్ ముత్తు మీనా

### వికలాంగుల పాఠశాల పరిశీలన

ప్రజాశక్తి - యానాం

స్థానిక బీచ్ రోడ్‌లో ఉన్న మానసిక వికలాంగుల పాఠశాలను పుదుచ్చేరి డిపార్ట్మెంట్ ఆఫ్ ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్మెంట్ డైరెక్టర్ ముత్తు మీనా శుక్రవారం సందర్శించారు. పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలపై ప్రిన్సిపల్ ఎస్ఎ.నాయుడును అడిగి తెలుసుకున్నారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్‌పి రెడ్డి మానసిక వికలాంగులకు ప్రత్యేక వసతులు సమకూర్చి, విద్యను అందిస్తున్న విధానంపై అభినందించారు. అనంతరం కొంత సమయం పాటు పిల్లలతో ముచ్చటించారు. తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ మేరీ, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ కె.శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ఇడితో మాట్లాడుతున్న ఆర్ఎఒ మునిస్వామి

### నష్టపరిహారం త్వరగా చెల్లించాలి

ప్రజాశక్తి - యానాం

యానాం మత్స్యకారులకు ఒఎన్‌జిసి సంస్థ నుంచి రావాల్సిన వేట నష్టపరిహారం త్వరగా చెల్లించాలని ప్రాంతీయ పరిపాలన అధికారి ఆర్.మునిస్వామి కోరారు. ఈ మేరకు శుక్రవారం కాకినాడలో ఒఎన్జిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రత్నేష్ కుమార్‌ను కలిసి పరిహారంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి.గొంతియ్య పాల్గొన్నారు.


అర్జున్ రావు దంపతులను సత్కరిస్తున్న సిబ్బంది

### అర్జునరావు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - యానాం

స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో ట్యాంక్ ఆపరేటర్ నుండి బిల్ కలెక్టర్‌గా 40 ఏళ్ల పాటు సేవలందించిన కుంచనపల్లి అర్జున్‌రావు ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా పలువురు శుక్రవారం ఆయనను అభినందించారు. మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన ఘనంగా సత్కరించారు. మున్సిపల్ కమిషనర్ అరుల్ ప్రగాశం, మేనేజర్ ఖండవల్లి రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

### 31ను హాలో - 2024 వేడుకలు

ప్రజాశక్తి- యానాం

పుదుచ్చేరి పర్యటకశాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 31వ తేదీన హాలో-2024 పేరిట న్యూ ఇయర్ వేడుకలును స్థానిక సీగల్స్ రెస్టారెంట్ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు ఆర్ఎఒ మునిస్వామి తెలిపారు. ఆదివారం రాత్రి పెద్దలకు, పిల్లలకు, యువకులకు లైవ్ మ్యూజిక్, డిజె డాన్స్ షోలు, ఆర్కెస్ట్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఆ రోజు అర్ధరాత్రి 12 గంటలకు భారీ బాణాసంచాతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నట్టు తెలిపారు. రూ.500 ఎంట్రీ ఫీజుగా నిర్ణయించినట్టు చెప్పారు. మరిన్ని వివరాలకు సీగల్స్ రెస్టారెంట్ సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.

### మద్యపానంతో జీవనశైలి అస్తవ్యస్తం

**యు.కొత్తపల్లి :** మద్యపానంతో జీవనశైలి అస్తవ్యస్తమవుతుందని మద్యపాన వ్యతిరేక ప్రచార సమితి అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్.రవికుమార్ అన్నారు. శుక్రవారం ఉప్పాడ రింగ్ రోడ్డు సెంటర్లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మద్యపానం అనర్థాలపై అవగాహన కల్పించారు. యువత ఎక్కువమంది మద్యం మత్తుకు అలవాటు పడి వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గుబ్బల తులసి కుమార్, ప్రధాన కార్యదర్శి కేసరి శ్రీనివాస్‌రావు, సిఐటియు కార్యదర్శి కెవి.సత్యనారాయణ, సిఐటియు మండల అధ్యక్షులు కె.నాగేశ్వరరావు, పోలరాజు, ప్రభుదాస్, చింత సూర్యనారాయణ, సమితి కన్వీనర్ ఎన్ సూర్యనారాయణ, ఎం.రూపస్ పాల్గొన్నారు.

### దుర్గమ్మ జాతరకు పటిష్ట బందోబస్తు

ప్రజాశక్తి-గండేపల్లి

మురారి గ్రామ శివారులో దుర్గమ్మ జాతర పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు జగ్గంపేట సిఐ లక్ష్మణరావు తెలిపారు. గండేపల్లి ఎస్ఐ ఎన్.రామకృష్ణతో కలిసి శుక్రవారం ఆయన బందోబస్తు ఏర్పాట్ల ఆలయ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆదివారం దుర్గమ్మ జాతరవి అంచనాల కన్నా అధికాంగా వస్తారని, వాహనాల రాకపోకలు అంతరాయం కలగకుండా తగు చర్యలు చేపట్టామని చెప్పారు. జాతరలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మురారి గ్రామ ఉప సర్పంచ్ జాస్తి వసంత్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సిఐ, ఎస్ఐ

### 79 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి-పెదపూడి

మండలంలో చింతపల్లి, గండ్రేడు గ్రామాలకు సంబంధించిన 79 మంది పేదలకు ఇళ్ల పట్టాలను ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శుక్రావరం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం వైఎస్.జగన్ పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తానని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని తెలుగుదేశం పార్టీ హేళన చేసిందని, కానీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి చెప్పినట్టుగానే తాను ముఖ్యమంత్రి అయిన తరువాత పేదవారికి ఇళ్ల స్థలాలు ఇచ్చారని చెప్పారు. ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తోందనఅనరు. గండ్రేడు గ్రామానికి సంబంధించి 56 మంది పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారు ఇప్పటివరకు గండ్రేడు గ్రామంలో 250 మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చామని, చింతపల్లి గ్రామానికి సంబంధించి 23 మంది పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కేతా తులసి శ్రీనివాస్, పార్టీ మండల కన్వీనర్ గుత్తుల రమణ, అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, మండల ఇన్‌ఛార్జి కర్రి శ్రీ వెంకటరెడ్డి, వేంద్ర గ్రామ సర్పంచ్ కోసూరి శ్రీనివాస్, చింతపల్లి సర్పంచ్ కొల్లు లోవకుమారి, సత్యనారాయణ, గండ్రేడు సర్పంచ్ కురుపూడి మాధవి లత శ్రీనివాస్, పాల్గొన్నారు.

### 'సిఎం వైఎస్ జగన్‌ను ఓటుతో తరిమి కొట్టాలి'

**కాకినాడ రూరల్ :** అన్నివర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న సిఎం వైఎస్.జగన్‌ను ఓటు ఆయుధంతో తరిమి కొట్టాలని కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం రూరల్ మండలంలోని తూరంగిలో అందరం చంద్రన్నకు అండగా నిలవాలి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుల్లిపల్లి శ్రీనివాసరావు, మిరప సూర్య ప్రకాష్, జక్కే అప్పారావు, యాసలపు కన్నబాబు, మేడవరపు ప్రసాద్ శర్మ, గురి గణేష్ కుమార్, గరికిన పెద్ద రాజు, జామి సత్తిరాజు, దొమ్మేటి వెంకట రమణ, పెమ్మాడి శ్రీను, బొజ్జ భవాని సాంబశివరావు, పలివెల గాయత్రి పాల్గొన్నారు.

### నాణ్యమైన దిగుబడులు సాధించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు పాటించి రబీ సీజన్‌లో రైతులు నాణ్యమైన అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ పరిశోధనా స్థానం అధిపతి డాక్టర్ వి.మునిరత్నం అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ పరిశోధనా స్థానంలో నిర్వహించిన 'శిక్షణ-సందర్శన' సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో వరి, అపరాలు, మొక్కజొన్న, చిరుధాన్యాలు నాణ్యమైన అధిక దిగుబడులు సాధించేలా కృషి చేయాలన్నారు. నారుమళ్లు, వెదజల్లే విధానాలపై, ఎరువులు, కలుపు నివారణ, సస్యరక్షణ విధానాలపై అవగాహన పెంచడం ద్వారా అధిక దిగుబడులు సాధించాలన్నారు. ఏరువాక కో-ఆర్డినేటర్ సిహెచ్‌వి.నరసింహారావు, శాస్త్రవేత్త ఎం.రామభద్ర రాజు, డాక్టర్ సుధీర్ కుమార్ సస్య రక్షణపై వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.నందకిషోర్, డాక్టర్ ప్రదీప్ జిల్లా వ్యవసాయ అధికారులు మల్లికార్జునరావు, వై.జ్యోతిర్మయి, కె.బాబూరావు పాల్గొన్నారు.

### 3న పంచాయతీరాజ్ సదస్సు

ప్రజాశక్తి- రౌతులపూడి

వచ్చే నెల 3న విజయవాడలో నిర్వహించనున్న పంచాయతీరాజ్ సదస్సును విజయవంతం చేయాలని కాకినాడ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు నందమూరి రాజా శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని 12,918 గ్రామాల నుంచి మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్‌పిటీసిలు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్లు రాజకీయాలకు అతీతంగా ఆహ్వానించినట్టు తెలిపారు.

### జీవవైవిధ్యంలో సమతుల్యత అవసరం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

వైవిధ్యం కలిగిన అనేక జీవ వృక్షజాతులు కలిసి మనుగడ సాగించడమే జీవ వైవిధ్యమని దీనిలో సమతుల్యత దెబ్బ తింటే దాని పరిణామాలు తీవ్రంగా ఉంటాయని న్యాయవాది యనమల రామం పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అడబాల రత్న ప్రసాద్ పాల్గొన్నారు.